


# బోధకుడు

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

**మూలవాక్యం: యోబు 36:22** ఆలోచించుము, దేవుడు శక్తిమంతుడై ఘనత వహించిన వాడు ఆయనను పోలిన బోధకుడెవడు?

**బోధించేవారే బోధకులు. బోధకులలో మంచి, చెడ్డ, దొంగ, అబద్ధ రకరకాల బోధకులున్నారు. యేసుక్రీస్తు తన తండ్రి మంచి బోధకుడని పరిచయం చేస్తూ, తాను కూడా ఒక మంచి బోధకుడని ఋజువు చేసుకున్నారు. పరిశుద్ధ బైబిల్ గ్రంథంలోని కొన్ని వాక్యాలను పరిశీలిద్దాం.**

1. **ఇశ్రాయేలుకు బోధకుడు - యేసు క్రీస్తు నికోదేముతో అనిన మాట : యోహాను 3:10 యేసు ఇట్లనెను నీవు ఇశ్రాయేలుకు బోధకుడవై యుండి వీటిని ఎరుగవా?**
2. **అన్యజనులకు బోధకుడు - పౌలు తన గురించి తాను చెప్పుకొనిన సాక్ష్యం: 1 తిమోతి 2:7** ఈ సాక్ష్యమిచ్చుటకై నేను ప్రకటించువాడనుగాను, అపొస్తలుడనుగాను, విశ్వాస సత్యముల విషయములో అన్యజనులకు బోధకుడను **గాను నియమింపబడితిని**నేను సత్యమే చెప్పుచున్నాను ., అబద్ధమాడుటలేదు.
3. **స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకుడు - పౌలు తిమోతికి చేసిన హెచ్చరిక : 2 తిమోతి 4:3** ఎందుకనగా జనులు హితబోధను (ఆరోగ్యకరమైన బోధన) సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని
4. **అబద్ధ బోధకులు - పేతురు భక్త కోటికి చేసిన హెచ్చరిక : 2 పేతురు 2:1** మరియు అబద్ధప్రవక్తలు ప్రజలలో ఉండిరి.అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకుతామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.
5. **మనుష్యుల చేత వందనములు కోరుకొనే బోధకులు - శాస్త్రుల బలహీనత: మత్తయి 23:7** సంత వీధులలో వందనములను మనుష్యుల చేత బోధకులని పిలువబడుటయు కోరుదురు.

## యేసుక్రీస్తు మాదిరియైన బోధకుడు:

a. **బోధకుడైన వాడు శిష్యుల పాదములు కడుగాలి : యోహాను 13:13,14** బోధకుడనియు, ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు; నేను బోధకుడను, ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే. **కాబట్టి ప్రభువును, బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే.**

b. **శిష్యుడు బోధకుని వలె ఉండాలి : మత్తయి 10:24, 25** శిష్యుడు బోధకునికంటె అధికుడు కాడు; దాసుడు యజమానునికంటె అధికుడు కాడు. శిష్యుడు తన బోధకునివలెను దాసుడు తన యజమానునివలెను ఉండిన చాలు . యజమానునికి బయెల్జెబూలని వారు పేరుపెట్టి యుండి ఇంటిన యెడల ఆయన యింటివారికి మరి నిశ్చయముగా ఆ పేరు పెట్టుదురు గదా.




1. **ప్రజలు ఆయనను బోధకునిగా గుర్తించారు: మత్తయి 26: 18** అందుకాయన మీరు పట్టణమందున్న ఫలాని మనుష్యుని యొద్దకు వెళ్లి నా కాలము సమీపమైయున్నది; నా శిష్యులతో కూడ నీ యింట పస్కాను ఆచరించెదనని బోధకుడు చెప్పుచున్నాడని అతనితో చెప్పుడనెను.
2. **యేసుక్రీస్తు సద్బోధకుడు : మార్కు 10:17** ఆయన బయలుదేరి మార్గమున పోవుచుండగా ఒకడు పరుగెత్తి కొని వచ్చి ఆయన యెదుట మోకాళ్లూని సద్బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయుదునని ఆయన నడిగెను.
3. **ప్రభువు మీలో ఒకడు నన్ను అప్పగిస్తారు అని చెప్పినప్పుడు అందరు నేనా? నేనా? అని అడిగారు. కాని ఇస్కరియోతు యూదా ఏమి ఎరగనట్లు బోధకుడా! నేనా? అని అడిగాడు. అందుకు ప్రభువు నీవే అని కూడా సమాధానమిచ్చారు : మత్తయి 26:25** ఆయనను అప్పగించిన యూదా బోధకుడా, నేనా? అని అడుగగా ఆయన నీవన్నట్టే అనెను.
4. **ముద్దు పెట్టి అప్పగించేటప్పుడు సైతం బోధకుడా నీకు శుభమని పలికాడు యూదా. అది ఒక లెక్కలేని ఈసడింపుతనం : మత్తయి 26:49** వెంటనే యేసు నొద్దకు వచ్చి బోధకుడా, నీకు శుభమని చెప్పి ఆయనను ముద్దు పెట్టుకొనెను.

**Alert:**

1. **మీరు ఇప్పటికే బోధకులై ఉండాలి : హెబ్రీ 5:12** కాలమునుబట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసినవారై యుండగా, దేవోక్తులలో మొదటి మూలపాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెనుమీరు పాలు . త్రాగవలసినవారే గాని బలమైన ఆహారము తినగలవారుకారు.
2. **బోధకులకు కఠినమైన తీర్పు : యాకోబు 3:1** నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి.
3. **దేవుడు నీ కోసం ఏర్పరచిన బోధకులను నీవు చూచెదవు : యెషయా 30:20** ప్రభువు నీకు క్లేశాన్నపానములనిచ్చును ఇక మీదట నీ బోధకులు దాగియుండరు నీవు కన్నులార నీ బోధకులను చూచెదవు

**చివరి దినాల్లో ఏ బోధకులను దేవుడు మనకు సిద్ధపరిచారో వారిని బయలు పరుస్తారు.**

**ముగింపు :**

**ఈ లోకంలో దేవుడు మనకు బోధించే పనిని అప్పగించారు. ఉన్నది ఉన్నట్లుగా అందరికి అర్థమయ్యే రీతిలో బోధించాలి. మన జీవితం మన బోధకు అర్థం వచ్చేలా ఉండాలి. మంచి బోధకుడిగా పేరు సంపాదించాలి. మన బోధ, వింటున్నవారందరికి దైవభక్తిని నేర్పించాలి.**

**పేరు ప్రఖ్యాతల కోసమో, ధనం కోసమో, ఆస్తి, అంతస్తుల కోసమో మనం ప్రాకులాడి మన లక్ష్యాన్ని పాడు చేసుకోకూడదు. జీవిత కాలమంత వినువారిగా మాత్రమే కాక ఆలాగున ప్రవర్తించే వారిగా దేవుడు మిమ్ములను మీరు చేయబోయే పరిచర్యలను దీవించును గాక ! ఈ లెంట్ మిమ్ములను ఒక మంచి బోధకునిగా, బోధకురాలిగా తీర్చిదిద్దును గాక ! ఆమెన్ ఆమెన్ ఆమెన్.**